## గద్వాల ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యే బండ్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్లు

గద్వాల, జనవరి 3 : జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డిని గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ జంబురామన్‌గౌడ్, రెడ్డి సంఘం నాయకులు రంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వీరేశ్, రంగారెడ్డి, స్వామి,సహదేవ్‌తోపాటు పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, ఎంపీపీ విజయ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ, నాయకులు వీరన్నగౌడ్, గోవర్ధన్ గౌడ్, వెంకటన్నగౌడ్, కిశోర్‌గౌడ్, రవిగౌడ్, రఘురాజగౌడ్, వెంకన్‌గౌడ్ ఉన్నారు.

## క్రీడలతోనే మానసికోల్లాసం: ఎమ్మెల్యే విజయుడు

అయిజ, జనవరి 3: యువతకు క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఐపీఎల్ ( అయిజ ప్రీమియర్ లీగ్ ) సీజన్ -8 క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొని ప్రతిభను కనబర్చాలన్నారు. క్రికెట్ క్రీడల్లో చక్కటి ఆటతీరును ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. అనంతరం గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు భరతనాట్యం, భక్తి గీతాలకు ప్రదర్శించిన నృత్యం పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవన్న, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాముడు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ



మృతురాలి కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని 9వ వార్డు భగీరథ కాలనీకి చెందిన వరలక్ష్మి బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, కౌన్సిలర్లు బాషానాయక్, బీఆర్‌ఎస్ నాయకులు ఆవుల రమేశ్, వినోద్‌గౌడ్, కిరణ్, శారద, సుజాత ఉన్నారు.

## ప్రైవేట్ కళాశాలల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అంబటి వినోద్‌కుమార్

వనపర్తి టౌన్, జనవరి 3: వనపర్తి జిల్లా ప్రైవేట్ కళాశాలల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్కాలర్స్ వృత్తి విద్య కళాశాలలో నిర్వహించిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కన్వీనర్‌గా రాష్ట్ర నాయకుడు డాక్టర్ జగదీశ్వర్ వ్యవహరించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబటి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రకాశ్, వెంకటేశ్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడిగా మల్లికార్జున్, సలహాదారులుగా వరప్రసాద్, రాంకుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా రాజేశ్వర్‌రావుస్వప్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శాలువా, పూలమాలతో కార్యవర్గాన్ని కళాశాలల యాజమాన్య సభ్యులు సన్మానించారు.

## వైభవోపేతం.. వేణుగోపాలస్వామి రథోత్సవం



రథాంగ హోమాన్ని నిర్వహిస్తున్న రాజవంశీయులు

గద్వాలటౌన్, జనవరి 3 : జిల్లా కేంద్రంలోని భీంనగర్‌లో కొలువుదీరిన సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్య హోమంతో ప్రత్యేక పుష్పఫలాభిషేకాలు చేశారు. సంస్థానాదీశుల వంశస్థులు, ఆలయ ధర్మకర్తలు, రాజవంశీయులు విక్రమసింహారెడ్డి, సుహాసినిరెడ్డి సంస్థాన సాంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజలు, రాజవంశీయులు లక్ష్మీకేశవరెడ్డి, వెంకటాద్రిరెడ్డి, సంయుక్తమ్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**EMI PLOTS**
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి।।. 7780483434.
NT-314492

**PLOT FOR SALE**
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

**WANTED**
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- సమయం దాటిపోతుందని ఆందోళన పడొద్దు
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- 'ప్రజాపాలన'లో దరఖాస్తుల స్వీకరణ



నాగల్‌కడ్మూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



పాల్కెపహాడ్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

అమరచింత, జనవరి 3: ఆరు గ్యారెంటీ హామీలను అర్హులందరికీ అందజేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని నాగల్‌కడ్మూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సమయం దాటిపోతుందని ఆందోళన పడొద్దని, దకఖాస్తుల స్వీకరణకు ప్రకటించిన ఆరో తేదీ దాటినా ఇంకా మిగిలిన వారి నుంచి దరఖాస్తులను తీసుకొని సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటీలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని , పట్టణంలో అయ్యప్పస్వాములు మహాపడిపూజ సందర్భంగా నిర్వహించిన పల్లకీ సేవ ఊరేగింపులో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఐదో వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాగల్‌కడ్మూర్ సర్పంచ్ రాజేశ్వరమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కౌన్సిలర్లు సింధూ, లేనిన్, నాయకులు నాగరాజుగౌడ్, జగన్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, కేపీ వెంకటేశ్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, తిరుమలేశ్, పెద్ద బాల్‌రాజ్ ఉన్నారు.

### ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు

మల్దకల్, జనవరి 3 : ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం మండలంలోని అమరవాయిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పూరించిన వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో కృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

ఉండవెల్లి, జనవరి 3: ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈవో కాంతమ్మ పేర్కొన్నారు. మండలంలోని కలుగోట్లలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కలుగోట్లలో 512, శేరుపల్లిలో 240దరఖాస్తులు స్వీకరించినట్లు తాసీల్దార్ వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో పద్మావతి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

### అలంపూర్ మండలంలో..

అలంపూర్, జనవరి 3: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య అన్నారు. ప్రజాపాలనలో భాగంగా బుధవారం అలంపూర్ పట్టణంలోని 1వ, 2వ వార్డుల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి సందేశం ప్రజలకు వినిపించారు. కార్యకమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, వైస్‌చైర్మన్ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పుష్పలత, ఇంతియాజ్ అలీ, బీఆర్‌ఎస్ నాయకులు రాజన్న, పెద్దమక్తార్, రుక్కు తదితరులు పాల్గొన్నారు.

### తప్పుల్లేకుండా నింపాలి

ప్రజాపాలనలో దరఖాస్తులను తప్పుల్లేకుండా నింపాలని జెడ్పీ సీఈవో కాంతమ్మ అన్నారు. మండలంలో సుల్తానాపురం, ర్యాలంపాడులో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి దరఖాస్తుదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ మంజుల, ఎంపీఈవో చంద్రకళ, ఆయా గ్రామాల కార్యదర్శులు రాఘవేంద్ర, టీం సభ్యులు పాల్గొన్నారు.

### 'ప్రజాపాలన' పరిశీలన

అయిజ, జనవరి 3: మున్సిపాలిటీలోని దుర్గానగర్‌లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, అధికారులు పాల్గొన్నారు.

### వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, జనవరి 3: మండలంలోని కోయిలదిన్నె, రామాపురంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేధికారి ముషాహిదాబేగం పర్యవేక్షించారు. రామాపురంలో తాసీల్దార్ జ్యోతి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీడీవో రవీంద్ర, ఎంపీవో తిరుపతన్న, కార్యదర్శులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఇటిక్యాల మండలంలో..

ఇటిక్యాల, జనవరి 3: మండలంలోని పెద్దదిన్నెలో తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఉదండాపురంలో ఎంపీవో భాస్కర్ బుధవారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పెద్దదిన్నెలో 508, ఉదండాపురంలో 634 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జనవరి 3 : పెబ్బేరు పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ బుధవారం పరిశీలించారు. 6,7 వార్డులకు సంబంధించిన కౌంటర్ల వద్దకు వెళ్లిన ఆయన సిబ్బంది, ప్రజలతో మాట్లాడారు. దరఖాస్తుదారులెవ్వరికీ ఇబ్బందులు కలుగకుండా వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదిశేషును ఆదేశించారు.

### అయిజ మండలంలో..

అయిజ రూరల్, జనవరి3: మండలంలోని సంకాపురం, ఎక్లాస్‌పురంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను తాసీల్దార్ ఆయా సర్పంచులు సుజాత, సునీతతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ సింగిలివిండో అధ్యక్షుడు రాముడు, ఆర్ఐ మధు, పంచాయతి కార్యదర్శి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, జనవరి 3 : ఆరు గ్యారెంటీల పథకంకోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలకేంద్రంతోపాటు మాందాపూర్, మల్లాయిపల్లి గ్రామాల్లో ప్రజలనుంచి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాంబాయి, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి సాజిత్ రహెమాన్, సర్పంచులు జయరాములుసాగర్, గోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘుయాదవ్ పాల్గొన్నారు.

## పథకాల అమలుకే ప్రజాపాలన

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు/పెద్దమందడి/గోపాల్‌పేట, జనవరి 3 : ప్రభుత్వ పథకాలు సరైన లబ్ధిదారులకు అందించేందుకే ప్రజాపాలన నిర్వహిస్తున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పెబ్బేరు మండలం శాఖాపురం, రంగాపురం, పెద్దమందడి మండల కేంద్రంతోపాటు గోపాల్‌పేట మండలంలోని పాల్కెపహాడ్‌లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వీకరించారు. పాల్కెపహాడ్‌లో 1083 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో హుస్సేనప్ప తెలిపారు. గ్రామాల్లో జరిగిన ప్రజాపాలనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ పద్మ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తాసీల్దార్ లక్ష్మి, సర్పంచులు రవికుమార్, గట్టన్న, ఎంపీపీ రఘు ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి, తాసీల్దార్ కిషన్‌నాయక్, అధ్యక్షుడు సత్యారెడ్డి, గోపాల్‌పేట జెడ్పీటీసీ భార్గవి, ప్రత్యేకాధికారి వెంకటరమణ, తాసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



అమరవాయిలో దరఖాస్తును పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి



పెబ్బేరులో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

# విద్యా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

వనపర్తి, జనవరి 3 : విద్యాశాఖ ద్వారా వచ్చే విద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాలలో కచ్చితంగా అమలు జరగాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోబుధవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా , మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లతో పాఠశాలల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం లైబ్రరీ పుస్తకాల సద్వినియోగం, విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రణాళికలను అమలు చేయడంలో విఫలమవుతున్న పాఠశాలలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ ద్వారా ఏదైతే విద్యా ప్రణాళికలు 5వతరగతి వరకు విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఎఫ్ఎల్ఎన్ 6 నుంచి 9 వతరగతి విద్యార్థులకు ఉన్నతి, 10 వతరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నిరంతరం తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. గత మూడునెలల్లో 50శాతం కన్నా తక్కువ హాజరు శాతం ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించారు. గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఊరి పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరలోనే 2 నుంచి 3 మండలాల ఉపాధ్యాయులతో కలిపి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ ప్లాన్ ఉండాలని దానిని అమలు చేయాలని సూచించారు. 10వతరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 10వతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రేరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో కార్యాలయం అధికారులు, ఎంఈవోలు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు, గెజిటెడ్ హెడ్ మాస్టర్లు తదితలు పాల్గొన్నారు.



హుండీ ఆదాయంతో పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది


## అలంపూర్ ఆలయ హుండీ లెక్కింపు

అలంపూర్, జనవరి 3: జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ హుండీని పాలకమండలి చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షించారు. రూ.57, 96, 176 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతోపాటు 79తులాల మిశ్రమ వెండి, 65గ్రాముల 200 మి.లీ. గ్రాముల మిశ్రమ బంగారం వచ్చినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కో ఆపరేటీవ్ బ్యాంకు మేనేజర్ అంజలి, బ్యాంకు సిబ్బంది, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గోపాల్‌పేట, జనవరి 3 : రేవల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం మదనాపురం శాస్త్రవేత్తలు రాజేందర్‌రెడ్డి, ఏవో అనిల్‌కుమార్, ఏఈవో ఫిరోజ్ క్షేత్ర స్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణపై వివరించారు. పంట చుట్టూ నాలుగు వరుసలు నేపియర్ గడ్డిని ఎర పంటగా వేసుకోవాలని సూచించారు. ఎకరానికి 4-5 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుడ్ల సముదాయాలను గుర్తించి ఏరివేసి నాశనం చేయాలన్నారు. పంట కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారులు సూచించిన మందులను పిచికారీ చేయాలని సూచించారు.

## సావిత్రీబాయి పూలేకు నివాళి



బాలికోన్నత పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయురాళ్లు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ , జనవరి 3 : వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లోని ఆయా మండలాల్లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు , ప్రధాన చౌరస్తాలో ఉద్యోగులు, విద్యార్థులు, అఖిల పక్ష నాయకులు సావిత్రీ బాయి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్త్రీవిద్య ద్వారా స్త్రీ విముక్తి కోసం చైతన్యం చేసిన మహనీయురాలని ఆమె సేవలను కొనియాడారు.

## లోక్ సభ ఎన్నికల ప్రచార సామగ్రి ధరల నిర్ణయం

గద్వాల, జనవరి 3 : జిల్లాలోని వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో లోక్‌సభ ఎన్నికల ప్రచార సామగ్రి ధరల పట్టిక తుదిజాబితాను విడుదల చేసినట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కలెక్టరేట్‌లో రాబోయే లోక్‌సభ సాధారణ ఎన్నికల 2024కోసం రాజకీయ ప్రతినిధులతో బుధవారం అదనపు కలెక్టర్ సమావేశమయ్యారు. లోక్‌సభ ప్రచార సామగ్రి ధరల జాబితాను రాజకీయ ప్రతినిధులకు అదనపు కలెక్టర్ వివరించారు. ఎన్నికల బరిలో నిలిచే రాజకీయ పార్టీల అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల నియమావళిని అదనపు కలెక్టర్ రాజకీయ నాయకులకు వివరించారు. అన్ని మండలాల్లో తప్పులున్న ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల చేర్పులు, మార్పులు బీఎల్‌వోలు, ఈఆర్‌వోలు చేస్తున్నారన్నారు. జనవరి 6న లోక్‌సభ ఎన్నికల ఓటర్ల సవరణ జాబితా విడుదల అవుతుందన్నారు. జనవరి 22వరకు సవరణ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను స్వీకరిస్తామన్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల అవుతుందన్నారు. సమావేశంలో సెక్షన్ అధికారి నరేశ్, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి, జనవరి 3 : జిల్లా పౌర సంబంధాల శాఖలో అవుట్ సోర్సింగ్ కింద సహాయ పౌరసంబంధాల అధికారి పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీపీఆర్వో సీతారాం బుధవారం ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి జర్నలిజంలో బ్యాచిలర్స్ డిగ్రీ లేదా ఏదైనా యూనివర్సిటీ నుంచి జర్నలిజంలో డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులని తెలిపారు. నియామకమైన ఏపీఆర్‌వోలకు నెలకు రూ. 36,750జీతం సైబర్‌టెక్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ, హైదరాబాద్ నుంచి చెల్లిస్తారని తెలిపారు. ఆస్తకి కలిగిన వారు ఈనెల 8న సాయంత్రం 5గంటల్లోగా తెల్లకాగితంపై పేరు, విద్యార్హతలు, చిరునామాతోపాటు విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్‌లు జతపరిచి జిల్లా సమీకృత కార్యాలయంలోని రూమ్ నెంబర్ 29లో అందజేయాలని సూచించారు.

## అసభ్య పోస్టు పెట్టిన వ్యక్తిపై ఫిర్యాదు

ఖిల్లాఘణపురం, జనవరి 3: దేవుళ్లను కించపరిస్తే సహించేది లేదని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం శ్రీరాముడిని కించపరుస్తూ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టిన వ్యక్తిపై హిందూ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. హిందువుల దేవుడైన శ్రీరామచంద్రుడి ఫొటోలను ఎం.డీ ముస్తాఫా అనే ఫేస్‌బుక్ యూజర్ ఐడీ కలిగిన వ్యక్తి అసభ్యకరంగా పోస్టులు పెట్టి హిందువుల మనోభావాలను దెబ్బతీశాడన్నారు. శ్రీరాముడిని అవమానించిన ముస్తాఫాను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ఎస్సైని కోరారు. శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు శ్రీరాముడిని అవమానించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.